RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 325 | శుక్రవారం | 31 - 05 - 2024 | పేజీలు : 4 | వెల : 5.00

## మళ్లీ భూముల సర్వే..



3

## హైదరాబాద్‌లో తిరుగుతున్న బూచోళ్లు



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : హైదరాబాద్ కేంద్రంగా పిల్లల్ని విక్రయిస్తున్న ఓ ముఠాను పట్టుకుంటే సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.పిల్లలు లేని దంపతులే టార్గెట్‌గా కిడ్నాప్ ముఠాలు విచ్చలవిడిగా విజృంభిస్తున్నాయి. పేదలు, అమాయకుల పిల్లల్ని ఎత్తుకొచ్చి నిలువునా అమ్మేస్తున్నాయి కిడ్నాప్ ముఠాలు. తాజాగా హైదరాబాద్ మేడిపల్లి

2

## నయిమ్ డైరీపై ఫోకస్



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : 2016 ఆగస్టు 8.. ఇది నయీం ఎన్‌కౌంటర్ జరిగిన డేట్.. అటు ఇటుగా ఎనిమిదేళ్లు అయ్యింది. ఈ ఎన్‌కౌంటర్ జరిగి జనాలకు నయీం పీడా విరగడైంది.. ఇది నిజం.. బట్ నయీం బాధితులకు న్యాయం జరిగిందా? నయీంకు అండగా ఉన్న పొలిటిషియన్స్‌కు, పోలీసు అధికారులకు తగిన శాస్తి జరిగిందా? దీనికి కాన్ఫిడెంట్‌గా యస్ అని ఆన్సర్ చెప్పలేము.

3

## అధికారుల అండదండలతో

# అక్రమ సొరంగం

సంగారెడ్డి - ప్రభాత సూర్యుడు : రుద్రారం సర్వేనెంబర్ 723/2 మరో అక్రమ సొరంగ మార్గం" అధికారుల అండదండలతో అక్రమంగా రైతుల పంట పొలాల నుంచి సొరంగ మార్గంలో పైపు లైన్ వేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గొలుసు కట్టు కాలువను కబ్జా చేసి అక్రమంగా నీటిపారుదల శాఖతో ఎటువంటి అనుమతులు లేకుండా భారీ అక్రమ కట్టడం కడుతుండడంతో ఈ వాస్తవాన్ని ప్రభాత సూర్యుడు వెలుగులోకి తీసుకొచ్చింది. పెద్ద ఎత్తున అధికారులకు ముడుపులు ముట్టడంతో ఏదేచ్ఛగా అక్రమ నిర్మాణం జరుగుతూనే ఉన్నది.

పటాన్చెరు మండల రుద్రారం గ్రామ జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 ఆనుకొని రుద్రారం చిన్న చెరువు నుండి లకడారం పెద్ద చెరువును కలిపే గొలుసు కట్టు వాగు పై భారీ అక్రమ కట్టడాలు ఇరిగేషన్ శాఖ నుండి ఎటువంటి ఎన్ ఓ సి లేకుండా భారీ ప్రాజెక్టు అక్రమంగా నిర్మిస్తున్నారని ప్రభాత సూర్యుడు వెలుగులోకి తెచ్చిన విషయం విధితమే!!! అధికారులు భారీ ఎత్తున ముడుపులు తీసుకొని రైతుల పంట పొలాల నుంచి మరో అక్రమ సొరంగ పైప్ లైన్ మార్గం వేస్తున్నారు. అంతకుముందే ఎనిమిది ఫీట్ల లోతు నుండి సొరంగ మార్గం ద్వారా రిలయన్స్ గ్యాస్ పైప్ లైన్ వేయడం జరిగింది. మళ్లీ ఇప్పుడు కొత్త సొరంగ మార్గం ద్వారా రిలయన్స్ గ్యాస్ లైన్ కు అతి దగ్గరలో మరొక సిమెంటు పైపులతో అతిపెద్ద పైపులైను సొరంగ మార్గం ద్వారా వేస్తున్నట్లు రుద్రారం గ్రామ రైతులు చెప్తున్నారు. ఇదే జరిగితే వచ్చే రోజులలో భూగర్భంలో వేడిని తట్టుకోక అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. దీనికి ఇరిగేషన్ శాఖ అధికారుల అండదండలు సంపూర్తిగా ఉన్నాయని అన్నారు. ఈ భారీ ప్రాజెక్టుపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని గొలుసు కట్టు కాలువను కాపాడాలని వచ్చే వర్షం కాలంలో వర్షం నీరు ముందుకు వెళ్లక మళ్ళీ వెనుకకు తిరిగి వచ్చి తమ పంట పొలాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నదని రైతులు అంటున్నారు.



సొరంగ మార్గం ద్వారా అక్రమ భారీ సిమెంట్ పైపులను సమకూర్చుకోవడం



ఇరిగేషన్ శాఖ అధికారుల అండదండలతో అక్రమ భూగర్భ పైపులైనుకై ఏర్పాట్లు

ఇదే విషయమై ఇరిగేషన్ శాఖ జిల్లా ఈఈ మధుసూదన్ రెడ్డిని సంప్రదించగా సరియైన సమాధానం చెప్పక సమస్యను పక్కదారి పట్టిస్తున్నట్లు మాట్లాడారు. ఏఈ చక్రవర్తిని సంప్రదించగా తన దగ్గర ఎటువంటి సమాచారం లేదని అన్నారు. డిప్యూటీ ఈ ఈ రామస్వామిని సంప్రదించగా మాట్లాడడానికి ఇష్టపడక తన ఫోను స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు.

ఈ పై ఇరిగేషన్ శాఖ అధికారులు కుమ్మక్కై లంచాలకు మరిగి అడ్డంగా రైతుల జీవితాలను నాశనం పట్టిస్తున్నారని, రాబోయే రోజుల్లో రుద్రారం చిన్న చెరువు నుండి లకడారం పెద్ద చెరువుకు కలిపే గొలుసుకట్టు వాగుపై ఏమైనా ప్రమాదాలు జరిగితే ఈ అధికారులనే బాధ్యులను చేసి, శిక్షార్హులను చేయాల్సిన అవసరం ఉందని రైతులు తమ గో డును వెలిబుచ్చారు.

### - సిపిఎం పోరాటం

అక్రమ కట్టడాలు, అక్రమ సొరంగ మార్గాలు ఏర్పాటు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఈ విషయంలో సిపిఎం పార్టీ అగ్రభాగాన ఉండి రైతుల పక్షం ఉండి పోరాటం చేస్తామని జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి కె రాజయ్య అన్నారు. ఇరిగేషన్ శాఖ నుండి ఎటువంటి ఎన్ ఓ సి లేకుండా అక్రమ కట్టడాలను నిలదీస్తామని అన్నారు జిల్లా ఈఈ కార్యాలయం ముందు ధర్నాకు కూడా సిద్ధమవుతామని అన్నారు. కలెక్టర్ కు సంబంధిత మంతృత్వ శాఖకు లేఖలు రాయనున్నట్టు తెలిపారు.

### - రైతుల పక్షాన బి.ఎస్.పి

అవినీతి అధికారుల అంతం చూస్తామని ఇరిగేషన్ శాఖ ఎన్ఓసీ లేకుండా కట్టడాలు ఎట్లా నిర్మిస్తారని దీని గోల్మాల్ వెనక ఇరిగేషన్ శాఖ హస్తము ఉన్నట్లు పటాన్ చెరువు బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బోడపట్ల నర్సింగరావు అన్నారు. ఈ విషయమై తమ బీఎస్పీ జిల్లా నాయకులతో మాట్లాడి రైతుల పక్షాన ఉండి రుద్రారం గొలుసు కట్టువాగును కాపాడుతామని తెలిపారు.

# మేడిగడ్డ లెక్క తేలుతుందా

- మేడిగడ్డ కాదు.. మేడిపండు
- మేడిగడ్డ ఓ డొల్ల అనేది మొదటినుంచే కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణ
- బ్యారేజ్ ఇంకేంత కుంగుతుందో అనే భయంలో ఇంజనీర్లు



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : మేడిగడ్డ ఓ మేడిపండు.. యస్.. ఇది ఏదో రైమింగ్ కోసం వాడుతున్న పదాలు కాదు. మేడిగడ్డ ఓ డొల్ల అనేది ఎప్పటి నుంచో కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణ. ఇప్పుడివి ఆరోపణలు కాదు.. నగ్న సత్యాలని తేలింది. గతంలో మొరాయించిన గేట్లు ఎత్తేందుకు ప్రయత్నిస్తుంటే వచ్చే శబ్దాలు విని ఇంజనీర్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. బ్యారేజ్ ఇంకేంత కుంగుతుందో అనే భయం పనులను ముందుకు సాగనివ్వడం లేదు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎక్స్‌పర్ట్ కమిటీ ఒక సూచన చేసింది. వర్షాకాలం రాకముందే మేడిగడ్డలో మొరాయించిన గేట్లన్నీ పైకి ఎత్తాలని చెప్పింది. లేదంటే మొత్తం బ్యారేజీకే అసలుకే మోసమని వార్నింగ్ ఇచ్చింది. అయితే ఇలా గేట్లు ఎత్తాలని ఎందుకు నిర్ణయించారో ఒకసారి గుర్తు చేసుకుందాం.. గతేడాది అక్టోబర్ 21న7వ నంబర్ బ్లాక్ కుంగింది. ఈ బ్లాక్‌లోని రెండు పియర్స్‌కు పగుళ్లు ఏర్పాడ్డాయి..దీంతో 19, 20, 21 పియర్ల మధ్య ఉన్న గేట్లను ఎత్తలేకపోయారు. కుంగిన సమయంలో నీటి లీకేజీని ఆపేందుకు ఏకంగా 40 వేల ఇసుక బస్తాలను వేశారు. అయితే ఈ గేట్లను ఎత్తడం అంత ఈజీ కాదు.



2

## రుద్రారం గొలుసు కట్టు కాలువ ను రక్షించుకుంటాం

బహుజన పార్టీ నాయకుడు- బోడ పట్ల నర్సింగరావు



ప్రభాత సూర్యుడు : బుధవారం ప్రభాత సూర్యుడు దినపత్రికలో విస్ఫోటాల అంచులో రుద్రారం గ్రామం అనే వార్త కథనంతో రుద్రారం గ్రామస్తుల కళ్ళు తెరిచినట్టాయని అన్నారు. బుధవారం బహుజన్ పార్టీ పటాన్చెరువు నియోజకవర్గ అధ్యక్షులు బోడ పట్ల

2

## రుద్రారం గ్రామ రైతులకు అండగా ఉద్యమిస్తాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి కే. రాజయ్య



ప్రభాత సూర్యుడు : రుద్రారం జాతీయ రహదారి నానుకొని చిన్న చెరువు నుండి లకడారం పెద్ద చెరువు లో వర్షపు వరద నీరును కలిపే

2

# మేడిగడ్డ లెక్క తేలుతుందా


ఎందుకంటే పునాదులు ఇప్పటికే కుంగాయి.టన్నుల బరువున్న ఈ గేట్లను ఇప్పుడు కదిలిస్తే బ్యారేజీ మరింత కుంగే ప్రమాదం.. సో పునాదులపై ఎలాంటి ప్రెజర్ పడకుండా.. క్రేన్లను ఏర్పాటు చేసి గేట్లను ఎత్తాలన్న దీనికి అనుగుణంగా 15వ నెంబర్‌ను సక్సెస్‌ఫుల్‌గా లిఫ్ట్ చేశారు. బట్ ఎప్పుడైతే 16వ నెంబర్ గేట్‌ను ఎత్తేందుకు ప్రయత్నించారో.. అప్పుడు శబ్దాలు, ప్రకంపనలు మొదలయ్యాయి. ఏంటా అని చూస్తే.. అసలు కింద మొత్తం అగాథమే ఉందని తేలింది.గుంతలు.. ఇప్పుడు మేడిగడ్డలో ఎక్కడ చూసిన కనిపిస్తున్నవి ఇవే.. వీటిని చూశాక గేట్ల పనుల విషయంలో అడుగు ముందుకు పడటం లేదు. నిజానికి మేడిగడ్డ బ్యారేజీలో గతంలో భారీ ఎత్తున నీటిని నిల్వ చేశారు. ఆ ఒత్తిడితో బ్యారేజీ కింద నుంచి ఇసుక పెద్ద మొత్తంలో కొట్టుకుపోయింది. దీంతో అడుగున పెద్ద అగాథం ఏర్పడిందని ఔఆూం అంచనాకు వచ్చింది. దీని సైజ్ ఏకంగా 12 వేల నుంచి 15 వేల క్యూబిక్ మీటర్ల వరకు ఉండొచ్చనేది ఓ అంచనా.. అయితే ఈ అగాధం ఒకే చోట లేదు.. బ్యారేజీ పొడవులన కొన్ని చోట్ల చిన్నగా.. మరికొన్ని చోట్ల పెద్దగా ఉన్నాయి. ఈ అగాధం కారణంగానే ఏడో బ్లాక్‌లో ప్రస్తుతం పియర్లు కుంగిపోయాయి. ఇప్పుడు రిపేర్లకు కూడా ఈ అగాథలే అడ్డుగా మారాయి.గేట్లను ఎత్తేందుకు ప్రయత్నిస్తే.. ర్యాఫ్ట్‌లు డ్యామేజ్ అవుతున్నాయి. మరిప్పుడు ఏం చేయాలి? పనులు ముందుకు సాగాలంటే ఏం చేయాలి? ప్రస్తుతం ర్యాఫ్ట్ కింద భారీ గుంతలను గ్రౌటింగ్ చేస్తున్నారు. కాంక్రీట్ గ్రౌటింగ్ కోసం రెండు మిషిన్లను తీసుకొచ్చి పనులు ప్రారంభించారు. ఈ పనులు పూర్తి కావాలంటే వారం టైమ్ పడుతుంది. ఈ



మొదటిపేజీ తరువాయి

పనులు సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ అయితేనే గేట్లు ఎత్తే అవకాశం ఉంది. ఏదీ ఏమైనా వర్షాకాలంలోపు మొత్తం గేట్లు ఎత్తాలి. లేదంటే అప్పుడు వచ్చే వరద కారణంగా మొత్తం బ్యారేజీనే దెబ్బతినే అవకాశం ఉంది. మరి గ్రౌటింగ్ పనులు ఫెయిల్ అయితే.. ఈ డౌట్ వచ్చిన ఇంజనీర్స్ ప్లాన్ బీని రెడీ చేశారు. అవసరమైతే మొత్తం గేట్‌నే తొలగించేందుకు రెడీ అవుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైందిఅసలు మేడిగడ్డ బ్యారేజీ కింది భాగంలో బొరియలు ఎగ్జాక్ట్‌గా ఎక్కడున్నాయి.. ? దీని కోసం ఎక్స్‌పర్ట్ కమిటీ మూడు సంస్థలను సూచించింది. ఆ సంస్థలతో అన్ని పరీక్షలు చేయించనున్నారు. ఆ సంస్థల రిపోర్ట్ ఆధారంగా ఇసుక, సిమెంటు మిశ్రమాన్ని ఆ ఆగాథాల్లో నింపి.. వాటిని పూడ్చివేయనున్నారు. ఇలా ప్రెషర్ గ్రౌటింగ్ చేసిన తర్వాత గేట్లు ఎత్తే పనులు ప్రారంభం కానున్నాయి.అసలు ప్రాజెక్టులో ఈ అగాథాలు ఎందుకు ఏర్పడ్డాయి? దీనికి ఆన్సర్ గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యమే అని తెలుస్తుంది. మేడిగడ్డ ప్రాజెక్ట్ 2019లో పూర్తైంది. ఆ ఇయర్‌లో వచ్చిన వరదలకే బ్యారేజ్ దెబ్బతిన్నది. కానీ ఈ విషయాన్ని అప్పటి ఇంజనీర్లు గుర్తించి ప్రభుత్వానికి చెప్పినా.. కేసీఆర్ సర్కార్ పట్టించుకోలేదు.. ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అప్పటి నుంచి ప్రతి ఇయర్.. కొంచెం కొంచెంగా బ్యారేజ్ డ్యామేజ్ అవుతూ వస్తుంది.. చివరికి కుంగిపోయింది. ఇప్పటికీ ఈ డేంజర్ బెల్స్ మోగుతూనే ఉన్నాయి. వచ్చే వర్షకాలంలో ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఏంటన్నది ఇంజనీర్ల భయం.అసలు మేడిగడ్డ ప్రాజెక్ట్ భవితవ్యం ఏంటి? భవిష్యత్తులో మళ్లీ అది బ్యారేజ్‌గా పనిచేస్తుందా? లేదా? సమాధానాలు రావాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.. అయితే ఒకటి మాత్రం నిజం.. నెక్ట్స్ సీజన్‌కి కూడా బ్యారేజ్‌తో ఎలాంటి ఉపయోగం

# హైదరాబాద్‌లో తిరుగుతున్న బూచోళ్లు



మొదటిపేజీ తరువాయి

కేంద్రంగా పిల్లలను అక్రమంగా తరలిస్తున్న ఓ ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు. ఢిల్లీ, పూణే నుంచి చిన్న పిల్లలను తీసుకొచ్చి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తోంది ఓ కిలాడీ ముఠా. 3 నెలల పసికందుల నుంచి ఏడాది పిల్లల వరకు విక్రయిస్తోందీ గ్యాంగ్. ఈ ముఠాపై పక్కా నిఘా పెట్టిన పోలీసులు.. 16 మంది చిన్నారులను కాపాడారు.శోభారాణి, స్వప్న,షేక్ సలీం సహా 11 మంది నిందితులు పిల్లల విక్రయ రాకెట్‌లో భాగమైనట్టు పోలీసుల విచారణలో తేలింది. పీర్జాదిగూడలోని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అడ్డాగా ఆర్ఎంపీ శోభారాణి ఎప్పటి నుంచో ఈ దందా నడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. పిల్లలు లేనివారికి అక్రమంగా చిన్నారులను అమ్మేసి లక్షలకు దండుకుంటున్నారు. ఇప్పటివరకు 50 మందిని విక్రయించినట్టు విచారణలో తేలింది.కాపాడిన 16 మంది పిల్లలను వారి తల్లిదండ్రుల దగ్గరకు అప్పజెప్తుంటే.. కొనుగోలు చేసిన దంపతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు పోసి కొన్నాం. పైగా ఇన్ని రోజులు మమకారంతో పెంచుకున్నాం మా పరిస్థితి ఏంటంటూ బోరున ఏడుస్తున్నారు.అయితే అక్రమంగా పిల్లలు కొన్నందుకు వాళ్ల మీద కూడా కేసులు నమోదు చేస్తున్నారు అధికారులు. ఎవరికైనా పిల్లలు లేకపోతే.. దత్తత తీసుకోవాలనిపిస్తే.. చట్టబద్ధంగా తీసుకోవాలి. అంతేగానీ ఇలా అక్రమంగా కొనుగోలు చేసి నేరాలకు పాల్పడొద్దంటూ హెచ్చరిస్తున్నారు పోలీసులు.

# రుద్రారం గ్రామ రైతులకు అండగా ఉద్యమిస్తాం

మొదటిపేజీ తరువాయి

గొలుసు కట్టు వాగును కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారిపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె రాజయ్య అన్నారు. గురువారం ప్రభాత సూర్యుడు తో మాట్లాడుతూ ఈ విషయంలో రుద్రారం గ్రామ రైతులకు అండగా ఉంటామని అన్నారు. రుద్రారం జాతీయ రహదారిని ఆనుకుని దాదాపు 8 ఫీట్ల లోతున రిలయన్స్ గ్యాస్ పైప్ లైన్ ఉన్నదని, వాగును కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మిస్తే భూమి, వాతావరణం సమతుల్యం దెబ్బతిని అగ్ని ప్రమాదాలు ఏర్పడి పెద్ద పెద్ద విస్పోటాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. తన చిన్నతనం నుండి రుద్రారం గ్రామ ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. కొన్ని ఏళ్ల నుండి గొలుసుకట్టు వాగు వర్షపు నీరు తీసుకొని పోయి లకడారం పెద్ద చెరువులో కలిసి పెద్ద చెరువు నిండుకుండల కనపడేదని అన్నారు. మత్స్య కార్మిక కుటుంబాలకు ఉపాధి చెరువుగా లకడారం చెరువు ఉందని అన్నారు. తమ సీపీఎం పార్టీ తో రుద్రారం గ్రామ ప్రజలకు మంచి సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. తమ జిల్లా కమిటీ అత్యవసర సమావే శా న్ని ఏర్పాటు చేసుకొని భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు. రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి అక్రమాలను తొలగించాలని అన్నారు. గొలుసుకట్టు కాలువను తవ్వి, 20 ఫీట్ల వెడల్పుతో పగడ్బందీగా వర్షపు వరద నీరును లకడారము పెద్ద చెరువులోకి సాఫీగా వెళ్లేటట్టు సిమెంటు కాంక్రీట్ తో నిర్మించాలని, భావితరాలకు ఉపయోగపడేటట్టు ఏర్పాటు చేయాలని అన్నారు. త్వరలోనే ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు, ఇరిగేషన్ శాఖ అధికారులకు, రెవెన్యూ శాఖ అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించడమే కాకుండా సమస్య తీరే వరకు ఉద్యమిస్తామని అన్నారు. ఇంత పెద్ద సమస్యను ప్రభాత సూర్యుడు దినపత్రిక వెలుగులోకి తేవడం నిజంగా హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రభాత సూర్యుడు యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రుద్రారం గొలుసు కట్టు కాలువ ను రక్షించుకుంటాం

మొదటిపేజీ తరువాయి

నర్సింగరావు మాట్లాడుతూ రుద్రారం గ్రామాన్ని అనుకొని జాతీయ రహదారి 65 నుండి చిన్న చెరువు లకడారం పెద్ద చెరువు వరకు అనుసంధానం చేసుకుంటూ ఎన్నో ఏళ్లుగా సాఫీగా వర్షపు వరద నీరుతో ప్రవహించి లకడార పెద్ద చెరువు నిండుకుండలా లా ఉండేదని అన్నారు. గొలుసు కట్టు కాలువ లకడారం పెద్ద చెరువు లో కలుస్తుందని అన్నారు. ఎప్పుడూ ప్రవహిస్తూ లాకడారం పెద్ద చెరువును నీటితో నింపుతూ మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తున్న కాలువ గొలుసుకట్టు కాలువ అని అన్నారు. వరద నీరు ప్రవహించే గొలుసు కట్ట కాలువ ను కబ్జా చేసి భారీ అక్రమ నిర్మాణం జరుగుతుందని అన్నారు. వాగును కబ్జా చేసి భారీ అక్ర నిర్మాణం జరిగితే వరద నీరు ఎదురుగా మళ్లీ వెనక్కు వచ్చి సాగు చేసుకుంటున్న రైతుల పంట పొలాల మునిగి రైతులు నష్టపోతారని అన్నారు. వర్షపు వరద నీరు తిరిగి వెనకకు రావడంతో వర్షాకాలంలో జాతీయ రహదారి మొత్తం ఒక చెరువును తలపించేలాగా ఉంటుందని అన్నారు. జాతీయ రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతలాయం ఏర్పడుతుందని అన్నారు. ఈ విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు కఠిన నిర్ణయం తీసుకొని అట్టి అక్రమ నిర్మాణం చేసే కట్టడాలను ను కూల్చివేసి వరద నీరు సక్రమంగా వెళ్లే గొలుసుకట్టు కాలువను కాపాడాలని అన్నారు. అంతేకాకుండా జాతీయ రహదారు అనుకొని ఎనిమిది ఫీట్ల లోతున రిలయన్స్ పైపులైను వెళ్తుందని ఇటువంటి భారీ నిర్మాణాలు జరిగితే భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ విషయమై జిల్లా ఇరిగేషన్ శాఖ ఈఈ కి రుద్రారం గ్రామ రైతులను తీసుకొని కలిసి మెమోరాండం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రుద్రారం గ్రామ పెద్దలు ఒక్క త్రాటి పైకి రావలసిన అవసరం ఉందని అన్నారు. ఇంత పెద్ద సమస్యను ప్రభాత సూర్యుడు పత్రిక వెలుగులోకి తెచ్చినందుకు బహుజన సమాజ్ పార్టీ తరఫున మరియు రుద్రారం గ్రామ ప్రజల తరఫున ప్రభాత సూర్యుడు యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అబ్దుల్లాపూర్ మెట్ – ప్రభాత సూర్యుడు : రెండేండ్ల కుమారునితో టిఫిన్లు తీసుకొని రావడం కోసం వెళ్లిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ గోదావరి జిల్లా కొవ్వూరు మండలం అతివదుల గ్రామానికి చెందిన శెట్టి కనక ప్రసాద్ (30) ప్రయివేటు ఉద్యోగం చేస్తూ భార్య పిల్లలతో కలిసి అబ్దుల్లాపూర్ మెట్ మండలం ఇనాం గూడ గ్రామంలో నివాసం ఉంటున్నారు. గురువారం ఉదయం తన 2 సంవత్సరాల కుమారుడు శివ కుమార్ ను తీసుకొని టిఫిన్ ల కోసం షైన్ బైక్ పై (AP39DY5520) అబ్దుల్లాపూర్మెట్ క్రాస్ రోడ్డుకు వెళ్లి తిరిగి వస్తుండగా అతివేగంతో వస్తున్నటువంటి డీసీఎం వాహనం (AP28TA5229) ఇనాముడా కమాన్ వద్ద కనక ప్రసాద్ ప్రయాణిస్తున్న బైకును ఢీకొట్టడంతో కనక ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు శివకుమార్ గాయాలతో బయటపడ్డాడు. కేసు నమోదు చేసుకున్న అబ్దుల్లాపూర్మెట్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. గాయపడ్డ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



# జీతాలు లేకుండా బ్రతికేది ఎలా

మెదక్, ప్రభాత సూర్యుడు : ఆరు నెలలుగా జీతాలు లేవు.. మేమెట్లా బతికేది.. మాపై ప్రభుత్వం ఎందుకు కక్షగట్టింది.. అందరి ఉద్యోగులకు ఇచ్చినట్టు మాకు కూడా నెలనెలా ఇచ్చి ఆదుకోవాలని గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ సఫాయి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూరీడు పొడవక ముందే ఇంటింటా తిరుగుతూ చెత్తబండి వచ్చిందమ్మా తడిపొడిచెత్త వేరుచేసి ఇవ్వండమ్మా అంటూ గ్రామంలో తిరుగుతూ ఊరును శుభ్రం చేస్తున్న సఫాయి కార్మికుల బాధలు వర్ణణాతీరం. పొద్దంతా కూలి పనిచేసి వచ్చిన డబ్బులతో పూట గడుపుకొనే ఈ రోజుల్లో ఆరునెలులుగా వారికి జీతాలు అందడం లేదు.

RNI: TELTEL12215
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# చిన్న హీరోల బాక్సాఫీసు ఫైట్

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : ఒక పక్క ఎలక్షన్స్ మరో పక్క ఐపీఎల్. దాంతో బడా చిత్రాలు 2024 సమ్మర్ సీజన్ వదిలేశాయి. నిజానికి మే 9న కల్కి 2829 ఒఆవిడుదల కాం ాల్సింది. అది వాయిదా పడింది. స్టార్ హీరోల చిత్రాలు లేకపో వడంతో చిన్న హీరోలు పండగ చేసుకుంటున్నారు. ఏప్రిల్ 5న ఫ్యామిలీ స్టార్ సినిమాతో విజయ్ దేవరకొండ ప్రేక్షకులను పలకరి ంచారు. ఫ్యామిలీ స్టార్ తర్వాత స్టార్ హీరోల చిత్రాలు విడు దలయ్యిందే లేదు.మే 31న ముగ్గురు చిన్న హీరోలు బాక్సాఫీస్ వద్ద ఫైట్ కి సిద్ధం అవుతున్నారు. పెద్దగా పోటీ లేని క్రమంలో హిట్ టాక్ తెచ్చుకున్న సినిమాకు వసూ ళ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. ఇంకా స్కూల్స్, కాలేజెస్ ఓపెన్ కాలేదు. కాబట్టి పాజిటివ్ టాక్ వస్తే పండగే అని చెప్పాలి. మరి ఈ శుక్రవారం విడుదల వుతున్న చిత్రాల వివరాలు చూస్తే? విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదా వరి చిత్రంతో సమ్మర్ బరిలో దిగారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రానికి కృష్ణ చైతన్య దర్శకుడు. నేహా శెట్టి, అంజలి హీరోయిన్స్ గా నటించిన ఈ చిత్రంలో విశ్వక్ సేన్ మాస్ రోల్ చేశారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదా వరి చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కి బాలకృష్ణ గెస్ట్ గా వచ్చాడు. కాబట్టి మంచి ప్రచారం దక్కింది. ఆర్ ఎక్స్ 100 ఫేమ్ కార్తికేయ నటించిన మూవీ భజే వాయు వేగం ఈ చిత్రం టైటిల్ విపరీ తంగా ఆకట్టుకుంది. పవన్ కళ్యాణ్ తో ఓజీ చిత్రం చేస్తున్న దర్శకుడు సుజీత్ ఈ చిత్రానికి ప్రచారం కల్పించారు.కార్తికేయ పాటు దర్శకుడిని సుజీత్ ఇంట ర్వ్యూ చేయడంతో భజే వాయు వేగం చిత్రానికి ప్లస్ అయ్యింది. మే 31న విడుదల అవుతున్న మూడో చిత్రం గం గం గణేశా . విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ హీరోగా నటించాడు. బేబీ వంటి బ్లాక్ బస్టర్ అనంతరం ఆనంద్ దేవరకొ ండ నుండి వస్తున్న చిత్రం ఇది. ప్రీ రిలీజ్ ఈవెంట్ కి రష్మిక మందాన గెస్ట్ గా రావడం కలిసొచ్చింది. మూడు చిత్రాల మీద బజ్ ఉంది. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న మూవీ లాభాలు పంచడం ఖాయం.

# నయిమ్ డైరీపై ఫోకస్


మొదటిపేజీ తరువాయి

ఎందుకంటే ఇంకా వీడని చిక్కు ముడులు అనేకం. తేలని డైరీ లెక్కలు అనంతం.. సో.. ఈ లెక్కలను తేల్చాలని చూస్తోంది ప్రస్తుత రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్ పాలనలో అడ్రస్ లేకుండా పోయిన ఈ కేసును మళ్లీ తిరిగి తవ్వాలని డిసైడ్ అయ్యారు.నయీం ఎన్‌కౌంటర్ తర్వాత ఏం జరిగింది? 602 మొబైల్స్.. 130 డైరీలు.. 1,050ఎకరాల భూమికి సంబంధించిన.. 750 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్.. భారీగా నగదు.. ఇవీ నయీం డెన్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న కొంచెం లిస్ట్.. అసలు నిజంగా పోలీసులు సీజ్ చేసిన సొమ్మెంత? బంగారమెంత? డెన్‌లో దొరికిన పెన్ డ్రైవ్‌లు ఎన్ని ? అందులో ఏముంది ? సీజ్ చేసిన వాటిని ఎక్కడ పెట్టారు? ఇలా అనేక ప్రశ్నలు ఇప్పటికీ కూడా మిస్టరీనే.. ఇవన్నీ పక్కన పెడితే అసలు నయీం డైరీలో ఏముంది అన్నది అత్యంత గోప్యంగా ఉంచారు. కొన్ని రోజుల పాటు హడావుడి చేసిన అప్పటి టీఆర్ఎస్ సర్కార్.. మెల్లిమెల్లిగా ఇష్యూను డైవర్ట్ చేసింది. పేరుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాట చేసినా.. విచారణ మాత్రం ఆటకెక్కింది అనేది హండ్రెడ్ పర్సెంట్ ట్రూత్.197.. నయీంపై ఉన్న కేసుల సంఖ్య ఇది.. 125.. ఇది అరెస్ట్ అయిన నయీం అనుచరుల సంఖ్య. అయితే చార్జ్‌షీట్ దాఖలు చేసింది మాత్రం కేవలం 18 కేసుల్లో మాత్రమే.. మరి మిగిలిని కేసుల సంగతేంటి? ఇదే ఇప్పుడు నయీం బాధితులు వేస్తున్న ప్రశ్న. ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ తమకు న్యాయం జరగలేదు అని నెత్తి నోరు బాదుకుంటున్నారు. అయితే విచారణ ముందుకు జరగపోవడానికి మెయిన్ రీజన్ నయీం డైరీ అని తెలుస్తోంది. ఎందుకంటే ఈ డైరీలో ఉన్నది పోలీస్ ఉన్నతాధికారులు, కొందరు రాజకీయ నేతల పేర్లు. ఒక్కసారి చర్యలు తీసుకోవడం షురూ అయితే.. శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లే నేతలు, పోలీసుల సంఖ్య పెద్దగానే ఉన్నట్టు కనిపించింది. అందుకే కొందరు పోలీసులపై తాత్కాలికంగా చర్యలు తీసుకొని.. చాలా మందికి క్లీన్‌చిట్ ఇచ్చేశారు. ఇక రాజకీయ నేతలపై చర్యలు తీసుకున్నారన్న ఊసే వినిపించలేదు.. కనిపించలేదు.. ఆ తర్వాత వార్తల్లో నయీం అన్న పేరే వినిపించడం మానేసింది.కాలం గడిచే కొద్ది.. ఈ కేసు కాలగర్భంలో కలిసిపోతుందని అంతా అనుకున్నారు. బట్.. నయీం వల్ల నాశనమైన జీవితాల సంఖ్య చాలా పెద్దది. అందుకే ఇప్పటికీ కూడా న్యాయం చేయండి మహాప్రభో అంటున్నారు. ఎందుకంటే నయీం, అతని అనుచరులు కబ్జాలు చేసిన భూములు. ఇప్పటికీ అసలు యజమానులకు చేరలేదు. అందుకే మళ్లీ తెరపైకి ఈ గ్యాంగ్‌స్టర్ కేసు వచ్చింది. తెలంగాణ పోలీసులు మళ్లీ ఈ కేసును తవ్వుతున్నారు. నయీం డైరీలో ఉన్న వీఐపీల పేర్లపై ఆరా తీయడం షురూ చేశారు. అసలు ఏ కేసు విచారణ ఏ దశలో ఉందో తెలుసుకుం టున్నారు. సో.. ఈసారి నయీం డైరీ మిస్టరీ ఇకవీడే సమయం కనిపిస్తోంది. అందులో ఉన్న నేతలు, పోలీస్ పెద్దల గుట్టు రట్టు కానుంది..

# మళ్లీ భూముల సర్వే..



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో భూములపరంగా క్షేత్ర స్థాయిలో ఉన్న హద్దు రాళ్ల పరంగా తీవ్ర వివాదాలు నెలకొని ఉన్నాయి. రికార్డులలో చూపే భూమి కొలతల వద్దకు వచ్చేసరికి తేడాలొస్తున్నాయి. దీనితో కొనుగోలు, అమ్మకం దారుల మధ్య వివాదాలు నెలకొంటున్నాయి. వాస్తవానికి పట్టా, ప్రభుత్వ, దేవాదాయ, అటవీ, వక్ఫ్ బోర్డు, భూదాన్ భూములు ఎన్నెన్ని ఉన్నాయి అనే వివరాలు రికార్డుల్లో నమోదై ఉంటాయి. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం వీటికి సంబంధించిన హద్దులుగానీ, మ్యాపులు గానీ లేవు. దాని ఫలితంగా లక్షల సంఖ్యలో భూవివాదాలు సంవత్సరాల తరబడి పెండింగ్ లోనే ఉండిపోయాయి. ముందు ఈ సమస్యలన్నీ సమగ్రంగా పరిశీలించి కొత్తగా రికార్డులు రూపొందిస్తేనే భూవివాదాలు పరిష్కారం అవుతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.కేంద్ర ప్రభుత్వం భూ సర్వేకు సంబంధించి ఆయా రాష్ట్రాల సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్ కమిషనర్‌లతో ఇటీవలే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఒక్కో రాష్ట్రంలో చేపట్టిన పురోగతిని కేంద్రం అడిగి తెలుసుకుంది. తెలంగాణ రాష్ట్రంలోనైతే ఈ కార్యక్రమం ఇంకా పట్టాలెక్కలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూ సర్వేపై హడావుడి చేసి మధ్యలోనే వదిలేసింది. 2017 ఆగస్టు 18న అప్పటి సీఎం కేసీఆర్ 'తెలంగాణలో ప్రతి అంగుళం భూమిని కొలుస్తాం. కొలిచిన భూమికి డిజిటల్ మ్యాప్ ఆఫ్ తెలంగాణను తయారు చేస్తాం' అని చెప్పారు. 2020 సెప్టెంబరు 9న మరోమారు భూముల సర్వే కోసం టెండర్లు పిలవాల్సి ఉందని, సభలో బిల్లులకు ఆమోదం తెలిపిన వెంటనే సర్వే కోసం ముందుకు వెళ్తామని కేసీఆర్ చెప్పారు.

2021 జూన్ 7న మంత్రివర్గ సమావేశంలో సమగ్ర భూ సర్వేపై చర్చించారు. జూన్ 9న డిజిటల్ సర్వే కోసం కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు ప్రకటించారు. డిజిటల్ భూ సర్వే చేపట్టేందుకు 29 ఏజన్సీలు ముందుకొచ్చినా అడుగు కూడా ముందుకు పడలేదు. డిజిటల్ భూ సర్వే ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.83.85 కోట్లు కూడా మంజూరు చేసింది. ఈ నిధుల్లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2.65 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. తర్వాత ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లలో కూడా ఈ కార్యక్రమానికి నిధులు కేటాయించినా నామమాత్రంగానే ఖర్చు చేశారు. తాజాగా ఇదే విషయాన్ని సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్ కమిషనర్ కేంద్రానికి వివరించారు. దీంతో 2025-26 మార్చి 31 నాటికి సమగ్ర భూ సర్వే కార్యక్రమం పూర్తి చేయాలని కేంద్రం గడువు విధించింది. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులకు యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంది. ఈ సర్టిఫికెట్ ఇస్తే ప్రతిపాదించిన నిధులు మొత్తం కేంద్రం మంజూరు చేసే అవకాశం కూడా ఉంది.సర్వే చేపడితే ప్రధానంగా ఇద్దరి వ్యక్తుల మధ్యన, దాయాదుల మధ్యన నెలకొన్న భూవివాదాలు పరిష్కారం అవుతాయి. క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణం, రికార్డుల్లో నమోదు చేసిన వివరాలకు సమానంగా ఉంటే భూమికి సంబంధించిన సమస్యలే తలెత్తవు. సర్వే నిర్వహిస్తే రికార్డుల అప్‌డేట్ కూడా జరిగిపోతుంది. ఏళ్ల తరబడి కోర్టులో కొనసాగుతున్న పలు భూ వివాద కేసులు కూడా తగ్గిపోతాయి. అంతే కాకుండా అటవీ, రెవెన్యూ శాఖల సరిహద్దుల్లోని భూముల వివాదాలకు పరిష్కారం దొరుకుంది. రాష్ట్రాల సరిహద్దుల వివాదాలు, గ్రామాలు, జిల్లాల మధ్యన నెలకొన్న సరిహద్దు వివాదాలు పరిష్కారమవుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర భూ సర్వేపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందుకు సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డు కమిషనర్ కార్యాలయం అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భూ సర్వే పూర్తి చేసేందుకు ఎన్ని నిధులు కావాలి? ఎంత మంది సిబ్బంది అవసరం? ఎన్ని రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయొచ్చు? సర్వే ద్వారా రైతులకు, ఇతర యజమానులకు కలిగే ప్రయోజనం ఎంత? సర్వే చేపట్టేటప్పుడు క్షేత్రస్థాయిలో నెలకొనే ఇబ్బందులేమిటి? తదితర అంశాలను అంచనా వేస్తూ, సమగ్ర నివేదికను తయారు చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్ కమిషనర్‌తో సమావేశమయ్యారు. భూ సర్వే చేపట్టేందుకు నివేదికలు రూపొందించాలంటూ ఆ విభాగాన్ని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో భూ సర్వే చేపట్టి భూ రికార్డులను అప్‌డేట్ చేసేందుకు డీఐఎల్ఆర్ఎంపీ (డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డు మోడ్రనైజేషన్) కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. అందులో భాగంగా ఆయా రాష్ట్రాలు కోరిన నిధులు కూడా మంజూరు చేస్తోంది.భూ సమగ్ర సర్వే ద్వారానే నిధులు సమకూర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు భూ సర్వే కోసం సిబ్బంది, అత్యాధునిక పరికరాలు, రికార్డుల అప్‌డేట్, తదితర అవసరాల కోసం రూ.300 కోట్లు కేటాయిస్తే, సర్వే పూర్తి చేసి రికార్డులు అప్‌డేట్ చేస్తామని చెప్పేందుకు సర్కారు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. భూములు సర్వే చేసిన అనంతరం సంబంధిత యజమానికి 14 అంకెలతో కూడిన భూ ఆధార్ నంబరును జారీ చేస్తారు. ఈ నంబరు ద్వారా ఆ భూమికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. ఈ నంబరును ఆన్‌లైన్‌లో కొడితే యజమాని పేరు, భూమి విస్తీర్ణం, భూమి స్వభావం, అక్షాంశాలు, రేఖాంశాల సహితంగా హద్దులు తెలుస్తాయి.

# కరోనాకు మించి మహమ్మారి

న్యూఢిల్లీ, ప్రభాత సూర్యుడు : ప్రపంచానికి మరో ముప్పు రాబోతోందా.. కరోనాను మించిన వైరస్ విజృంభించబోతోందా.. ప్రజలు సంసిద్ధంగా ఉండాల్సిందేనా అంటే అవుననే అంటున్నారు. యూకే మాజీ ప్రధాన శాస్త్రీయ సలహాదారు పాట్రిక్ వాలెన్స్. బ్రిటిష్ ప్రభుత్వం మరో మహమ్మారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇదే సమయంలో దీనిని ఎదుర్కొనేందుకు ప్రపంచం సిద్ధంగా లేదని పేర్కొన్నారు. పోవైస్‌లోని హే ఫెస్టివల్‌లో జరిగిన ఒక ప్యానెల్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు.2021లో నిర్వహించిన జీ7 సదస్సులో వాలెన్స్ కీలక విషయాలు వెల్లడించారు. కోవిడ్ కన్నా తీవ్రమైన మహమ్మారి ప్రపంచంపై విరుచుకు పడుతుందని తెలిపారు. వేగవంతమైన రోగ నిర్ధారణ పరీక్షలు, వేగవంతమైన టీకాలు, వేగవంతమైన చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉండాలి అని సూచించారు. ఇదిలా ఉండగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఊూ)విడుదల చేసిన ప్రపంచ ఆరోగ్య గణాంకాల ప్రకారం.. కోవిడ్ ?19 మహమ్మారి జనన సమయంలో ఆయుర్ధాయం పుట్టినప్పుడు ఆరోగ్యకరమైన ఆయుర్ధాయం (ఊంఒఇ) యొక్క స్థిరమైన లాభం ధోరణిని తిప్పికొట్టింది. కోవిడ్ కారణంగా మనిషి ఆయుర్ధాయం తగ్గిందని తెలిపింది. 2019 నుంచి 2021 మధ్య, ప్రపంచ ఆయుర్ధాయం 1.8 సంవత్సరాలు తగ్గిందని తెలిపింది. 2012 నాటికి పడిపోయిందని పేర్కొంది. ప్రపంచ ఆరోగ్యవంతమైన ఆయుర్ధాయం 2021లో 1.5 సంవత్సరాలు తగ్గి 61.9 సంవత్సరాలకు పడిపోయింది (2012 స్థాయికి తిరిగి వచ్చింది).2024 నివేదిక కూడా ప్రపంచవ్యాప్తంగా ప్రభావాలు అసమానంగా ఎలా అనుభవించాయో హైలైట్ చేస్తుంది. 2019 మరియు 2021 మధ్య కాలంలో ఆయుర్ధాయం సుమారు 3 సంవత్సరాలు, ఆరోగ్యకరమైన ఆయుర్ధాయం 2.5 సంవత్సరాలు తగ్గడంతో అమెరికా మరియు ఆగ్నేయాసియా ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీనికి విరుద్ధంగా, పాండమిక్ యొక్క మొదటి రెండు సంవత్సరాలలో పశ్చిమ పసిఫిక్ ప్రాంతం కనిష్టంగా ప్రభావితమైంది. ఆయుర్ధాయం 0.1 సంవత్సరాల కంటే తక్కువ, ఆరోగ్యకరమైన ఆయుర్ధాయం 0.2 సంవత్సరాలలో నష్టపోయింది.

**– చైనాల్ మహమ్మారి**

వూహాన్ ల్యాబ్‌లో కోవిడ్?19 వైరస్‌ను సృష్టించి దానిని బయటకు వదిలిన డ్రాగన్ కంట్రీ చైనా మరో వైరస్‌ను పుట్టించింది. హెబీ మెడికల్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు ఎబోలా తరహాలోని మరో కొత్త వైరస్‌ను సృష్టించారు. ఎబోలా మాదిరిగానే ఈ వైరస్ చాలా ప్రమాదకరమైనది. మనిషిని కేవలం మూడు నెలలల్లోనే ఇది చంపేస్తుంది. వ్యాధికారక ప్రభావాలను అధ్యయనం చేసేందుకే శాస్త్రవేత్తలు ఈ వైరస్‌ను సృష్టించారు. అయితే ఇప్పుడు ఈ వైరస్ ప్రయోజనాలు, ప్రమాదాలపై సర్వత్రా చర్చ జరుగుతోంది. కోవిడ్ తరహాలో బయటకు వస్తే ప్రపంచానికి మరో ముప్పు దప్పదన్న ఆందోళన వ్యక్తమవుతోంది. శాస్త్రవేత్తలు కనుగొన్న ఈ వైరస్ స్వభావం సింథటిక్ అని తెలుస్తోంది. ఈ అధ్యయన నివేదిక సైన్స్ డైరెక్ట్‌లో ప్రచురితమైంది.ఎబోలా వైరస్‌ను ఉపయోగించి సృష్టించిన ఈ కొత్త వైరస్‌పై సాగిస్తున్న పరిశోధన వివాదాస్పదంగా మారింది. అయితే ఈ పరిశోధన ఉద్దేశం వివిధ వ్యాధులను నివారించడం. లక్షణాలను పరిశోధించడం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ వైరస్ మనిషి శరీరంపై ఎబోలా లాంటి ప్రభావాన్నే చూపుతుంది. పరిశోధకుల బృందం ఎబోలా వైరస్ నుంచి గ్లైకోప్రొటీన్(పీజీ)ని స్వీకరించేందుకు వెసిక్యూలర్ స్టోమాటిటిస్ వైరస్(వీఎస్‌వీ)ని ఉపయోగించిందిఇక ఈ వైరస్‌ను శాస్త్రవేత్తలు సిరియన్ హామ్స్టర్స్(జంతువుల)సమూహంపై పరీక్షించారు. వీటిలో ఐదు మగ, ఐదు ఆడ జాతులు ఉన్నాయి. ఈ జంతువులకు ఈ వైరస్‌ను ఇంజెక్టు చేయగా, వాటిలో ఎబోలా లాంటి లక్షణాలు కనిపించాఇ. మూడు రోజుల్లోనే అవి మృతిచెందాయి. ఈ వైరస్ ఇంజెక్ టచేయగానే కొన్ని జంవుతువుల కళ్లు దెబ్బతిన్నాయి. ఆప్టిక్ నరాలలో తీవ్రమైన ప్రభావం కనిపించింది.

ఎడిటోరియల్ EDITORIAL

## శాస్త్రీయత లోపం..పెద్ద శాపం

ప్రభాత సూర్యుడు, డెస్క్ : సార్వత్రిక సమరం పతాక స్థాయికి వచ్చేసింది. సినిమా భాషలో చెప్పాలంటే క్లైమాక్స్ కు చేరుకుంది. అయితే జూన్ 1వ తారీఖు ఓటు వేసే వారు లక్కీఫెలోస్ అని చెప్పవచ్చు. ఎందుకంటే అదే రోజు అర్థరాత్రి వరకూ ఎగ్జిట్ పోల్ సర్వే సంస్థలు ఏ పార్టీ ఎక్కడ గెలుస్తుంది మెజారిటీతో అధికారం చేపట్టబోయే పార్టీ ఏమిటో చెప్పేస్తారు. ఎగ్జిట్ పోల్ సర్వే ఎగ్జాట్ గా అంచనా వేస్తుందా అంటే దానికి ఎక్కడా శాస్త్రీయత ఉండదు. ఒక్కో సర్వే సంస్థ ఒక్కో రీతిన సర్వే అంశాలు చెబుతూ ప్రజలను పక్కతోవ పట్టిస్తంటాయి. ఒకప్పుడు కనీసం 70 శాతమో లేక 80 శాతమో నమ్మశక్యంగా ఉండేవి. మరి ఇప్పుడు రాజకీయ పార్టీలే తమకు అనుకూలంటా ఉండే సంస్థలతో సర్వేలు చేపట్టి చెప్పిస్తున్నారు. అసలు ఫలితాలు వచ్చేసరికి ఖంగు తింటున్నారు. తెలుగు రాష్ట్రాలలో 13న జరిగిన ఎన్నికల తర్వాత 23 రోజులు ఉత్కంఠగా ఎదురుచూడాల్సిన పరిస్థితి. అంటే దాదాపు నెల్లాళ్లు టెన్షన్ అనుభవిస్తూ ఎదురుచూస్తున్నారు. సాధారణ పౌరుల నుంచి సెలబ్రిటీల దాకా అంతా ఉత్కంఠగా ఎదురుచూసేవి ఎగ్జిట్ పోల్ సర్వేలే. మరి అవి ప్రజల విశ్వాసాన్ని ఈ సారైనా చూరగొంటాయా లేదా అన్నది చూడాలి.వాస్తవానికి ప్రీపోల్ సర్వేలకు, ఎగ్జిట్ పోల్ సర్వేలకు పెద్దగా తేడా కనిపించదు. ఎందుకంటే 2003 సంవత్సరం ఆఖరులో జరిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్ గడ్, రాజస్తాన్ ఎన్నికలలో బీజేపీకి అనుకూల ఫలితాలు రావడంతో ఇండియా షైనింగ్ నినాదంతో 2004 కేంద్రంల బీజేపీ ముందస్తు ఎన్నికలకు వెళ్లింది. అయితే బీజేపీకి అనుకూలంగా అప్పటి ఫలితాలు రావడంతో ఇండియా షైనింగ్ నినాదంతో 2004 కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లింది. అయితే అప్పట్లో బీజేపీ మిళితమైన ఎన్డీఏ కూటమికి 240 నుంచి 250 స్థానాలు వస్తాయని మెజారిటీ పోల్స్ ప్రకటించాయి. అయితే ఫలితాలు మాత్రం తారుమారయ్యాయి. ఎన్డీయే కూటమి కేవలం 187 స్థానాలకే పరిమితమయింది. ప్రీ పోల్ సర్వేలకు, ఎగ్జిట్ పోల్ అంచనాలకు పెద్ద వ్యత్యాసం కనిపించదు. 2003 చివర్లో జరిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్ ఎన్నికల్లో బీజేపీకి అనుకూల ఫలితాలు రావడంతో ఇండియా షైనింగ్ నినాదంతో 2004 కేంద్రంలో బీజేపీ ముందస్తు ఎన్నికలకు వెళ్లింది. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి 240?250 నుంచి స్థానాలు సాధిస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ ప్రకటించగా ఫలితాలు రివర్సయ్యాయి. ఎన్‌డీఏ 187కే పరిమితమైంది. ఎగ్జిట్ పోల్స్ ఎగ్జాట్ గా అంచనాలు వేయలేకపోవడంతో దాదాపు 70 స్థానాలలో ఫలితాలు వ్యతిరేకంగా వచ్చాయి.2014 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కూడా బీజేపీ సొంతంగా స్పష్టమైన మెజారిటీ సాధించబోతోందని ఎగ్జిట్ పోల్స్ అన్నీ దాదాపు అంచనాలు వేశాయి. కానీ అవి ఊహించిన రీతిలో మెజారిటీ స్థానాలు బీజేపీ దక్కించుకోలేకపోయింది. 2016 చివర్లో మోదీ సర్కార్ పెద్ద నోట్లను రద్దు చేశాక సామాన్య జనం ఎంతలా ఇబ్బందులు పడ్డారో అందరికీ తెలిసింది. అయితే జనం కసిగా ఈ సారి జరగబోయే ఎన్నికలలో ఎన్డీఏ కూటమి సరైన గుణపాఠం చెబుతారని అంతా అంచనాలు వేశారు. ఆ వెంటనే జరిగిన 2017 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తల్లక్రిందులయ్యాయి. హంగ్ వస్తుందని చాలా సంస్థలు తమ అంచనాలను ప్రకటించాయి. అయితే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పని నిరూపిస్తూ బీజేపీ ఏకంగా 300 స్థానాలు తన సొంతం చేసుకుంది. ఎన్నికల్లో ఎవరికి ఓటేసే అవకాశం ఉందంటూ ఓటర్ల అభిప్రాయాలను తెలుసుకుని రూపొందించేవి ఒపీనియన్ పోల్స్. ఓటేసి పోలింగ్ బూత్‌ల నుంచి తిరిగి వెళ్లే ఓటర్లను ప్రశ్నించి వేసే అంచనాలే ఎగ్జిట్ పోల్స్. ఒపీనియన్ పోల్స్ ఫలితాలను ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి ముందు వరకు ప్రకటించవచ్చు. తుది దశ పోలింగ్ ముగిశాక ఎగ్జిట్ పోల్స్ విడుదల చేసుకోవచ్చు.చాలావరకూ ఒపీనియన్ పోల్స్ అంచనాలు తల్లక్రిందులు కావడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అంచనాలల తప్పులు ఎంత తక్కువగా ఉంటే ఫలితాలు అంత కచ్చితంగా దగ్గరగా ఉంటాయి. 1999 లోక్ సభ ఎన్నికలలో ఒపీనియన్ పోల్స్ అంచనాలు, వాస్తవ ఫలితాల మధ్య 20 సీట్లు తేడా వచ్చాయి. 2009 ఎన్నికలకు వచ్చేసరికి ఈ గ్యాప్ 25 నుంచి 60 స్థానాలకు పెరిగింది. 2014 సంవవ్సరానికి వచ్చేసరికి 50 నుంచి 100 సీట్ల వరకూ తేడాలొచ్చాయి. అలా ఒక్కో పార్టీ/కూటమికి వచ్చే స్థానాలను లెక్కగడుతుంటాయి. ఇది కాలం చెల్లిన పాత విధానమని నిపుణులు అంటున్నారు. పోలింగ్ ఏజెన్సీలు సర్వేకు కావాల్సిన బలమైన వసతులు లేకపోవడం కూడా అంచనాల్లో తప్పులు పెరగడానికి కారణం.ప్రతి నియోజకవర్గం నుంచి శాంపిల్ సైజు వీలైనంత ఎక్కువగా ఉండాలి. ఇందుకు భారీగా సిబ్బంది, నిధులు, సమయం కావాలి. కానీ మన దగ్గర పోల్ ఏజెన్సీలకు ఈ వనరుల్లేవు. పార్టీల సంఖ్య ఎంత ఎక్కువగా ఉంటే, ఫలితాల అంచనాలు అంత కష్టమవుతాయని సీఎస్‌డీఎస్ సైతం చెబుతోంది. 2014 ఎన్నికలలో 464 పార్టీలు పోటీ చేశాయి. 1998తో పోలిస్తే ఇది రెట్టింపు. పోలింగ్ ఏజెన్సీలు పోటాపోటీగా పెరుగుతున్నాయి. దాంతో చాలా శాస్త్రీయంగా పోల్ సర్వేలు నిర్వహించకుండానే ఫలితాలు వెల్లడిస్తున్నాయి. సర్వే అంచనాలు ఎందుకు తప్పాయని చాలా పోలింగ్ ఏజెన్సీలు విశ్లేషణను చేసుకోవడం లేదు. పైగా సర్వే ఫలితాలను ఎలా రూపొందించారో ఆధారాలను కూడా వెల్లడించడం లేదు. ప్రీ పోల్ అంచనాలకు సంబంధించి జవాబుదారీ లేకపోవడం కూడా సమస్యకు కారణమే.


# 10 ఏళ్లలో 60 వేల మంది తగ్గారు



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : తెలంగాణ సిరుల గని సింగరేణిలో ఒకప్పుడు లక్షకు పైగా కార్మికులు పనిచేసేవారు. అలాంటిది సింగరేణిలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కార్మికుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. రాష్ట్రంలో సింగరేణి పరిధి వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో కార్మికుల సంఖ్య దాదాపు 40 వేలకు పడిపోయింది. బీఆర్ఎస్ హయాంలో గడచిన 5 సంవత్సరాలలో బాగా తగ్గుముఖం పట్టింది. కొత్తగా నియామకాలు చేపట్టకపోగా..కార్మికుల సంక్షేమ పథకాలన్నీ అటకెక్కించేశారు. దీనితో ఉన్న కార్మికులే వేరే ఉద్యోగాలు వెదుక్కునే పరిస్థితి కల్పించారు బీఆర్ఎస్ నేతలు. దీనితో ప్రతిష్ఠాత్మక సింగరేణి సంస్థ మనుగడకే ప్రమాదం వాటిల్లే పరిస్థితి వచ్చింది. శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాల పరిధిలో ఐదేళ్ల క్రితం సుమారు 21 వేల మంది ఉన్న కార్మికులు ప్రస్తుతం 14 వేలకు చేరారు. అయితే తెలంగాణలో కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి విస్తరణపై దృష్టి పెట్టింది. కాస్ట్‌లో పంప్డ్‌స్టోరేజీ హైడ్రో పవర్ ప్లాంట్‌తో పాటు సింగరేణి విస్తరించిన ఆరు జిల్లాల్లో ఓపెన్ కాస్ట్ మట్టి గుట్టలపై విండ్ పవర్ ఉత్పత్తి చేసేందుకు ఫోకస్ చేసింది. ఈ విషయాలపై సింగరేణి సంస్థ ఉన్నతాధికారులు ఇప్పటికే ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చారు. పార్లమెంట్ రిజల్ట్ అనంతరం ప్రభుత్వ నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.దాదాపు ఆరు జిల్లాలలో విస్తరించిన సింగరేణి సంస్థ మొదట్లో బొగ్గు ఉత్పత్తి, రవాణాపైనే ఫోకస్ పెట్టింది. 2016లో జైపూర్ ప్లాంట్ లో రెండు యూనిట్ల ద్వారా 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించింది. తర్వాత మొదటి దశలో తొమ్మిది ప్రాంతాలలో 13 సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి 235 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నారు. రెండో దశలో భాగంగా 232 మెగావాట్ల సోలార్ పవర్ ను ఉత్పత్తి చేసేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా మందమర్రిలో 67.5 మెగావాట్ల ప్లాంట్, రామగుండం పరిధిలోని ఓవర్ బర్డెన్ డంప్ లో 37 మెగావాట్ల ప్లాంట్, శ్రీరాంపూర్ ప్రాంతంలో 27.5 మెగావాట్ల ప్లాంట్, కొత్తగూడెంలో 32.5 మెగావాట్ల ప్లాంట్, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ సెంటర్ ఆవరణలో 32.5 మెగావాట్ల ప్లాంట్, ఇల్లందులో 37.5 మెగావాట్ల ప్లాంట్ ను నిర్మాణం చేయనున్నారు. ఇక జైపర్ పవర్ ప్లాంట్ ను విస్తరించడంలో భాగంగా రెండో దశలో 800 మెగావాట్ల మూడవ యూనిట్ ను నిర్మించేందుకు ఇప్పటికే శంకుస్థాపన చేశారు. ప్లాంట్ ఆవరణలోనే రూ.5,900 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు.సంస్థ ఉత్పత్తి పెరిగినప్పటికీ కార్మికుల సంఖ్య అధికంగా ఉందన్న నెపంతో బీఆర్ఎస్ సూచనల ప్రకారం సంస్థ యాజమాన్యం కార్మికులను తగ్గించే పన్నాగం పన్నింది. గోల్డెన్ షేక్‌హ్యాండ్ పథకాన్ని తెరపైకి తేవడం ద్వారా సర్వీసు మిగిలి ఉండగానే కార్మికులను ముందస్తుగా ఉద్యోగాల్లో నుంచి తొలగించే ప్రక్రియకు నాంది పలికింది. అలా ప్రారంభమైన కార్మికుల ఏరివేత కారణంగా సింగరేణి వ్యాప్తంగా వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. బొగ్గు ఉత్పత్తిపై సింగరేణి యాజమాన్యం చూపుతున్న శ్రద్ధ సంస్థ మనుగడపై చూపడం లేదనే అభిప్రాయాలు ఉన్నాయి. అండర్ గ్రౌండ్ గనులను క్రమంగా మూసి వేస్తున్న యాజమాన్యం, వాటి స్థానంలో ఓపెన్‌కాస్టు గనులను తెరపైకి తెచ్చింది. . రామకృష్ణాపూర్ ఓసీ మూతవేతకు సిద్ధంగా ఉండగా, దాని జీవితకాలం పెంచే అవకాశంపై బీఆర్ఎస్ ఏనాడూ దృష్టి సారించలేదు. ఆర్కే ఓసీ వద్ద షాఫ్ట్‌బ్లాక్ మైన్ ప్రారంభిస్తే జీవితకాలం పెరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడే అవకాశాలున్నాయి అయినప్పటికీ బీఆర్ఎస్ వీటిపై ఏనాడూ ఫోకస్ పెట్టలేదు.స్థిరమైన ఇంధన వనరులను వినియోగించుకొని ముందుకు సాగాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన మేరకు సింగరేణి సంస్థ కార్యాచరణను రూపొందించుకుంది. ఇందులో భాగంగా ఇల్లందు సమీపంలోని జేకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ వద్ద అనుకూలంగా ఉండడంతో పంప్డ్‌స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సింగరేణి సంస్థ ప్రణాళికలు రెడీ చేసింది. కింది ప్రాంతంలో డ్యామ్‌ను నిర్మించి అందులో స్టోర్ అయిన నీటిని పంప్‌ల ద్వారా ఎత్తైన ప్రాంతానికి పంపించి తిరిగి కిందకు తీసుకువస్తూ టర్బైన్లను తిప్పడం వల్ల పవర్ జనరేట్ అవుతుంది. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. ఇలా పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్‌ను నెలకొల్పడానికి సింగరేణి సంస్థ అన్ని ఏర్పాట్లు చేసుకుంది. ఇదే విషయంపై సంస్థ ఉన్నతాధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదిక సైతం అందజేశారు. రాష్ట్రంలో విండ్ పవర్ (పవన విద్యుత్) ఉత్పత్తికి అవకాశాలు ఉన్న నేపథ్యంలో అటు వైపు కూడా అడుగులు వేసేందుకు సింగరేణి సంస్థ సిద్ధమైంది. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్‌ల వద్ద బొగ్గు వెలికితీత కోసం తవ్వి తీసిన మట్టి గుట్టలపై విండ్ పవర్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవచ్చని సింగరేణి సంస్థ భావిస్తోంది. ఇందుకోసం ప్రణాళికలుసైతం రెడీ చేసుకుంది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి పర్మిషన్ తీసుకుని విస్తరణ దిశగా అడుగులు వేసేందుకు సంస్థ ఎదురుచూస్తోంది.

# మోడీ గెలిస్తే.. రికార్డే

న్యూఢిల్లీ, ప్రభాత సూర్యుడు : దేశంలో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ తుది అంకానికి చేరుకుంది. 543 స్థానాలకు ఏడు విడతల్లో ఎన్నికలు నిర్వహించే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఇప్పటి వరకు ఆరు విడతల పోలింగ్ పూర్తయింది. జూన్ 1న తుది విడత ఓటింగ్ జరుగనుంది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఓ సర్వే వైరల్ అవుతోంది. ప్రముఖ సర్వే సంస్థ టౌమ్స్‌నౌ చేసిన సర్వే ఫలితాలుగా ప్రచారం చేస్తున్నారు. ఈ సర్వేలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని 370 స్థానాలు సాధిస్తుందని అంచనా. ఇక కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి కేవలం 140 సీట్లు వస్తాయని సర్వే తెలిపింది. దేశంలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందని అంతా భావిస్తున్న తరుణంలో టౌమ్స్‌నౌ సర్వే బీజేపీకి అనుకూలంగా ఉండడం, అదీ భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని తెలుపడం సంచలనంగా మారింది.వరుసగా బీజేపీ మూడు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన చరిత్ర లేదు. కాంగ్రెస్ పేరిట ఈ రికార్డు ఉంది. ఈసారి బీజేపీ గెలిచి.. నరేంద్రమోదీ ప్రధాని అయితే అది సరికొత్త రికార్డు అవుతుంది. ఇప్పటికే బీజేపీ రెండు పర్యాయాలు సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. మరోమారు సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి రావడం మరో రికార్డు. ఇక వరుసగా మూడు పర్యాయాలు ప్రధాని అయిన రికార్డు ఇప్పటి వరకు జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉంది. మోదీ మూడోసారి ప్రధాని అయితే.. ఆ రికార్డు సమం అవుతుంది.టైమ్స్‌నౌ సర్వే చూస్తే? ఇండియా కూటమికి మళ్లీ నిరాశే అనిపిస్తుంది. కూటమిలో మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్, లాలూప్రసాద్‌యాదవ్, శరద్‌పవార్, ఉద్ధవ్‌ఠాక్రే, స్టాలిన్, పిరయి విజయన్, వంటి ఉద్ధండులు ఉన్నారు. అయినా కూటమి 140 సీట్లు దాటే పరిస్థితి లేదని సర్వే తేల్చడం గమనార్హం. ఇసారి ఎలాగైనా బీజేపీని గద్దె దించాలన్న లక్ష్యంలో ఇండియా కూటమి గట్టిగా ప్రయత్నిస్తోంది. అయినా ఫలితం లేకపోవడం కూటమిని టెన్షన్ పెడుతోంది. ఈమేరకు ఈనెల 1న ఇండియా కూటమి సమావేశం కానుంది. ఫలితాల తర్వాత తీసుకునే చర్యలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.ఇక బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమి గెలిచి నరేంద్రమోదీ



ప్రధాని అయితే మాత్రం ప్రపంచంలో భారత్‌కు తిరుగు ఉండదు. ఇప్పటికే ప్రపంచంలోని చాలా దేశాలు భారత ఎన్నికలను నిశితంగా గమనిస్తున్నాయి. ఇప్పటికే మోదీ విశ్వగురువుగా కీర్తించబడుతున్నారు. మరోమారు ఆయనే ప్రధాని అయితే.. ఇకపై ప్రపంచ దేశాలు శాసించే స్థాయి నుంచి అర్థించేస్థాయికి వస్తాయని నిపుణులు భావిస్తున్నారు. మరి టైమ్స్‌నౌ సర్వే ఫలితాలు ఏమేరకు నిజమవుతాయో తెలియాలంటే జూన్ 1 వరకు వేచి ఉండాలి.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR(V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215